క్లుప్తంగా

స్వచ్ఛంద సేవకులకు సన్మానం



స్వచ్ఛంద సేవకులను సన్మానిస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

కాకినాడ రూరల్: అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో గురువారం జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకులను ఘనంగా సన్మానించారు. నిస్వార్థ సేవకులుగా నిత్యం పేదలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్ధులకు అన్న, వస్త్ర, నిత్యావసర సరకులను పంపిణీ చేస్తున్న ఎం.వరలక్ష్మి, బండి సుజాత, పిల్లి నాగేశ్వరరావును అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించారు. వారి సేవలను నిరంతరం కొనసాగించాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు గట్టి సత్యనారాయణ, డాక్టరు శిరీష, అడబాల రత్నప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, అడబాల సత్యనారాయణ, సబ్బే దీప్తి, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

భీమేశ్వర స్వామి హుండీల లెక్కింపు

బోట్‌క్లబ్: నగరంలోని దేవాలయం వీధిలో ఉన్న బాలాత్రిపుర సుందరి సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో హుండీలను గురువారం దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కించారు. ఎనిమిది నెలల వ్యవధికి రూ.3.32 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ రాపర్తి రాజేశ్వరరావు తెలిపారు. హుండీల లెక్కింపులో దేవదాయ శాఖ తనిఖీదారు వడ్డి ఫణికుమార్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజినల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్ఎంవో	98499 03871
ఆర్ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873

పేరుకే డ్రైనేజీ

- డస్ట్‌బిన్‌లా మారిన చీడీలపార కాలువ
- దుర్వాసనతో స్థానిక ప్రజలకు ఇక్కట్లు
- పాడైపోతున్న ఏసీలు, వెండి వస్తువులు
- పట్టించుకోని పారిశుధ్య యంత్రాంగం



చెత్తా చెదారంతో నిండి ఉన్న చీడీలపార డ్రైనేజీ

కాకినాడ లీగల్: నగరపాలక సంస్థ పరిధిలోని అశోక్‌నగర్ నుంచి ఇంద్రపాలెం కాలువకు అనుసంధానం చేస్తూ చీడీలపార డ్రైనేజీ నిర్మించారు. స్థానిక అశోక్‌నగర్ నుంచి శారదాంబ గుడి, గాంధీనగర్, రామారావుపేట ప్రాంతాల మీదుగా ఇంద్రపాలెం ఉప్పుటేరు కాలువను కలుపుతూ ఈ చీడీల పార డ్రైనేజీ నిర్మించారు. ఈ డ్రైనేజీని ఆనుకుని ప్రజలు నివాసాలు ఏర్పర్చుకున్నారు. అలాగే పశువుల పెంపకం కూడా చేస్తున్నారు. డ్రైనేజీలో నిత్యం స్థానికులు ఇళ్ల నుంచి చెత్తాచెదారంతో పాటు, పశువుల యజమానులు పెంట, పేడ ఈ డ్రైనేజీలో పారవేస్తున్నారు. ఇళ్లకు వచ్చే పారిశుధ్య కార్మికులకు చెత్త ఇవ్వకుండా, డ్రైనేజీలో వేయడంతో మురుగునీరు పారకుండా, ఎక్కడికక్కడ నిలిచిపోతోంది.

రోగాల బారినపడుతూ..

డ్రైనేజీ ప్రవహించకపోవడంతో ఈ ప్రాంతమంతా తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో స్థానికులతో పాటు, డ్రైనేజీకి సమీపంలో ప్రయాణించే ప్రజల ముక్కుపుటలు అదిరిపోతున్నాయి. నిల్వ ఉన్న నీరు, ఇతర కారణాలతో ఈ ప్రాంతంలో గాలి పీల్చడంతో స్థానికులు వివిధ రోగాల బారిన పడుతున్నారు. దోమలతో డెంగీ, మలేరియా వంటి జ్వరాల పాలవుతున్నారు.

విలువైన వస్తువులు కూడా..

అలాగే డ్రైనేజీ నుంచి వచ్చే విషపు గాలితో డ్రైనేజీ సమీపంలో ఉన్న ఇళ్లలోని ఏసీలు, వెండి వస్తువులు, ఇతర ఖరీదైన వస్తువులు త్వరగా పాడైపోతున్నాయి. కొత్త ఏసీలు కొన్న 6 నుంచి 8 నెలల లోపే కాయిల్స్ చిల్లులు పడి పనికిరాకుండా పోతున్నాయి. అలాగే వెండి వస్తువులు ఈ గాలి కారణంగా నల్లగా మారిపోతున్నాయి.

ఫిర్యాదులు చేసినా..

చెత్త చెదారం వేసే స్థానికులకు పరిసర ప్రాంతాల ప్రజలు ఎంత చెప్పినా వినిపించుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఈ విషయమై ఆయా ప్రాంతాలకు చెందిన సచివాలయ శానిటరీ సిబ్బందికి స్థానికులు ఫిర్యాదులు చేస్తే, చెత్త వేసే సమయంలో ఫొటోలు, వీడియోలు తీసి ఇస్తే చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. దీంతో ఈ సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియక స్థానికంగా ఉండే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక పశువుల యజమాని డ్రైనేజీలో పేడ, చెత్త వేయడాన్ని సచివాలయ శానిటరీ సెక్రటరీకి చూపించి చెబితే, మేము నోటీసు ఇచ్చాం. కానీ అతను స్పందించడం లేదు మేము ఏమీ చేయలేమని పారిశుధ్య సిబ్బంది చేతులెత్తేశారు. చీడీల పార డ్రైనేజీ, దీనివల్ల వచ్చే సమస్యలపై అధికారులు స్పందించి, డ్రైనేజీలో చెత్తాచెదారం వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దోమలతో రోగాలు



చీడీల పార డ్రైనేజీలో చెత్తాచెదారం వేయడంతో మురుగు నీరు పారక దుర్వాసన వస్తోంది. దీంతో ఈ డ్రైనేజీలో విష కీటకాలు, దోమలు వృద్ధి చెంది, స్థానికంగా ఉండే ఇళ్లల్లోకి చొరబడుతున్నాయి. ఈ దోమల వల్ల ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారు. డ్రైనేజీలో చెత్త వేయకుండా, మురుగునీరు పారేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– కె.సత్యనారాయణ, స్థానికుడు

విలువైన వస్తువులు డ్యామేజ్



చీడీల పార సమీపంలో స్థానికంగా ఉండే గృహ యజమానులు ఏర్పాటు చేసుకునే ఏసీలతో పాటు, విలువైన వస్తువులు, వెండి వస్తువులు పాడైపోతున్నాయి. ఏసీ మెకానిక్‌లు, ఇతర మెకానిక్‌లను తెచ్చి చూపిస్తే, ఈ ప్రాంత కాలువ నుంచి వచ్చే విషపు గాలి వల్ల త్వరగా పాడైపోతున్నాయని చెబుతున్నారు. దీనిపై అధికారులు స్పందించి, డ్రైనేజీని క్లీన్ చేసి, మురుగునీరు పారేలా చర్యలు తీసుకోవాలి.

– కె.కృష్ణ, స్థానికుడు

క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి



విద్యార్థులతో కమిషన్ సభ్యురాలు ఆదిలక్ష్మి, హెచ్‌ఎం వెంకటరమణ

కరప: పాఠశాల స్థాయిలో క్రమశిక్షణతో కూడిన విద్యనందించి, విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు టి.ఆదిలక్ష్మి అన్నారు. మండలంలోని నడకుదురులో మండల ప్రాథమిక పాఠశాలను గురువారం ఆమె సందర్శించారు. పాఠశాల తీరుతెన్నులు, విద్యార్థుల సామర్థ్యం, ఉపాధ్యాయుల విద్యాబోధన తీరును పరిశీలించారు. ఉపాధ్యాయులకు ఆమె పలు సూచనలు చేశారు. మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగు నిర్వహణ ఏర్పాట్లపై ఆరా తీశారు. బాలల హక్కుల కోసం, మహిళల రక్షణకు, విద్యా ప్రగతికి ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాలను, పథకాలను తల్లిదండ్రులకు వివరించి, అవగాహన కల్పించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, పాఠశాలలో సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట హెచ్‌ఎం వాకాడ వెంకటరమణ, కె.విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి ప్రయత్నాలు



కలెక్టర్ షణ్మోహన్‌ను కలిసిన వాటర్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు

కాకినాడ సిటీ: నగరంలోని ఎన్టీఆర్ బీచ్‌లో వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇందులో భాగంగా వాటర్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ ప్రతాప్‌నాయుడు, రాష్ట్ర వాటర్ స్పోర్ట్స్ అధ్యక్షుడు బలరామనాయుడు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి శ్రీనివాసరావులు గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ షణ్మోహన్‌ను కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు.

గంటాలమ్మ, సాయిబాబా విగ్రహాల పునః ప్రతిష్ఠ



కరపలో పునః ప్రతిష్ఠించిన గంటాలమ్మ తల్లి



కరపలో పునః ప్రతిష్ఠించిన షిర్డీ సాయిబాబా



విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంలో నిర్వహిస్తున్న హోమం

కరప: గ్రామంలోని పల్లపు వీధిలో పునర్నిర్మించిన గంటాలమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం గంటాలమ్మ తల్లి, సాయిబాబా విగ్రహాల ప్రతిష్ఠ అత్యంత భక్తి,శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయం శిథిలావస్థకు చేరడంతో పల్లపు వీధి, గ్రామస్తులు, భక్తులు ఇచ్చిన విరాళాలతో ఆలయాన్ని పునర్నిర్మించి, విగ్రహాలను పునః ప్రతిష్ఠించారు. ముందురోజైన బుధవారం గణపతి పూజ, పుణ్యహవాచనం, అఖండ దీపారాధన, మంటపారాధన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ఉదయం గణపతి పూజ, సహస్ర దేవతారాధన, హోమం, యంత్ర ప్రతిస్థాపన, విగ్రహ శిఖర ప్రతిష్ఠాపన, పూర్ణాహుతి, శిఖరాభిషేకం, కుంభదృష్టి, గోదృష్టి, మహదాశీర్వచనం తదితర పూజాదికాలను నిర్వహించిన వేద పండితులు అనంతరం గంటాలమ్మ తల్లి, సాయిబాబా విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. కరప, పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా?



అశోక్‌నగర్ సాయిబాబా ఆలయం పక్క వీధిలో ధ్వంసమైన కల్వర్టు శ్లాబు

బోట్‌క్లబ్: నిత్యం వందలాది మంది ప్రయాణించే రహదారిలో కల్వర్టు పాడైనా కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. స్థానిక అశోక్‌నగర్ సాయిబాబా ఆలయం పక్క వీధిలో నెల రోజులుగా కల్వర్టు శ్లాబు ధ్వంసమైంది. అది తెలియక చాలా మంది ద్విచక్ర వాహనాలపై వేగంగా వచ్చి, అందులో పడి గాయాల పాలవుతున్నారు. పగలు ఎలా ఉన్నా, రాత్రి సమయాల్లో కొత్తగా వచ్చే వారు తరచూ ప్రమాదాలు బారిన పడుతున్నారు. కార్పొరేషన్ అధికారులు ఈ కల్వర్టుకు కనీస మరమ్మతులు చేయడం లేదు. ఇప్పటికైనా కార్పొరేషన్ ఉన్నతాధికారులు స్పందించి దీనికి మరమ్మతులు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఎన్నికల్లో 89 శాతం పోలింగ్



కాకినాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ సేవలు

కరప: మండలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కరపలో ఏర్పాటు చేసిన బూత్‌లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఈ కేంద్రంలో 89.33 శాతం పోలింగ్ జరిగింది. స్థానిక పంచాయతీ కార్యాలయంలోని పోలింగ్ బూత్‌కు 75 మంది ఓటర్లను కేటాయించగా, 67 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్టు పోలింగ్ బూత్ అధికారులు తెలిపారు. కరప ఎస్సై టి.సునీత సిబ్బందితో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

రూరల్‌లో 90.63 శాతం

కాకినాడ రూరల్: టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ కాకినాడ రూరల్‌లో ప్రశాంతంగా జరిగింది. రమణయ్యపేటలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. మొత్తం 758 ఓట్లకు గాను 90.63 శాతంలో 687 ఓట్లు పోలయ్యాయి. వీటిలో మహిళలు 351 మంది, పురుషులు 336 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల పరిశీలకుడు హర్షవర్ధన్ పరిశీలించారు, ఉపాధ్యాయులకు హెల్ప్ డెస్క్ ద్వారా ఇబ్బందులకు లేకుండా అసిస్టెంట్ రిట్నరింగ్ అధికారి హోదాలో తహసీల్దార్ కుమారి, డీటీ సురేష్, సిబ్బంది సహకారం అందించారు. పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు.



కాకినాడ రూరల్ కేంద్రం వద్ద సహాయకురాలితో ఓటు వేసేందుకు వస్తున్న అంధ టీచర్ ఐజాక్

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమ పూజలు

బోట్‌క్లబ్: నగరంలోని స్థానిక ద్వారకానగర్‌లో ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారికి గురువారం కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి సహస్రనామ కుంకుమ పూజలు జరిగాయి. ఈ పూజల్లో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో మహిళలు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈఓ పల్లాల కృష్ణారెడ్డి ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకూ ప్రతి ఆదివారం 108 బిందెలతో అభిషేకం జరుగుతుందన్నారు. ప్రతి గురువారం ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు..



అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

కాకినాడ రూరల్: అక్రమంగా మద్యం సీసాలు కలిగి ఉన్న సామర్లకోట మండలం పి.వేమవం గ్రామానికి చెందిన వ్యక్తి శ్రీపతి సోమరాజును గురువారం అరెస్టు చేసినట్టు ఎక్సైజ్ నార్త్ స్టేషన్ సీఐ రామ్మోహనరావు తెలిపారు. నిందితుడు నుంచి 180 ఎంఎల్ మద్యం 24 సీసాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. దాడిలో ఎస్సై కుమార్, సిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు.

బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

కరప: కాలినడకన ఇంటికి వెళ్తున్న వ్యక్తిని మోటార్ బైక్ ఢీకొనడంతో గాయపడ్డాడు. పోలీసుల వివరాల మేరకు, మండలంలోని నడకుదురు గ్రామానికి చెందిన మడికి ఏసుదాసు బుధవారం రాత్రి బహిర్భూమికి బయటకు వెళ్లాడు. ఇంటికి తిరిగొస్తుండగా కాకినాడ వైపు నుంచి పెనుగుదురు వైపు వస్తున్న మోటార్ బైక్ అతడిని ఢీకొంది. ఈ ఘటనలో ఏసుదాసుకు తలపై, శరీరంపై కొన్నిచోట్ల గాయాలయ్యాయి. చికిత్స కోసం అతనిని కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతున్నాడు. క్షతగాత్రుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరప ఎస్సై టి.సునీత గురువారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలి

– ఎంఈఓ కృష్ణవేణి



హెచ్‌ఎంలకు సూచనలిస్తున్న ఎంఈఓ కృష్ణవేణి

కరప: మెగా పేరెంట్లు, టీచర్ల మీటింగ్‌కు మండలంలోని 65 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులందరూ హాజరయ్యేలా హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కె.బులి కృష్ణవేణి అన్నారు. స్థానిక నక్కా సూర్యనారాయణమూర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం సాయంత్రం కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు ఈ నెల ఏడున జరిగే మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఏర్పాట్లపై అధికారులు, హెచ్‌ఎంలకు వర్చ్యువల్ రివ్యూ నిర్వహించారు. అనంతరం మండలంలోని హెచ్‌ఎంలతో ఎంఈఓ కృష్ణవేణి సమీక్ష జరిపారు. ఈ మీటింగ్‌కు విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి, వారి పిల్లల సంపూర్ణ అభివృద్ధిపై చర్చిస్తారన్నారు. హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ ఇవ్వడం ద్వారా ప్రగతిని తెలియజేయాలన్నారు. తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించడం, ఆరోజు ఎండీఎం మెనూ ప్రకారం సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేస్తారన్నారు. మెగా పీటీఎం కార్యక్రమానికి దాతలను, పూర్వ విద్యార్థులను ఆహ్వానించి విజయవంతం చేయాలని ఎంఈఓ కోరారు. సీఆర్పీలు పి.రాజు, పి.సునీత, పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరే రైళ్లు

ట్రైన్ నం.	స్టేషన్	గమ్య స్థానం	వెళ్లే సమయం	వచ్చే సమయం
17258	కాకినాడ పోర్టు	విజయవాడ (డైలీ మెము)	04.20	23.03
17267	కాకినాడ పోర్టు	విశాఖపట్నం (డైలీ మెము)	04.45	21.28
12755	కాకినాడ పోర్టు	భావనగర్ (భావనగర్)గురు	05.50	16.48
17206	కాకినాడ పోర్టు	సాయినగర్ (షిర్డీ) సోమ, బుధ, శని	06.10	18.55
17221	కాకినాడ పోర్టు	లోకమాన్య తిలక్ (ఎల్‌టీటీ) బుధ, శని	09.10	13.43
17655	కాకినాడ పోర్టు	పుదుచ్చేరి (సర్కార్) ఆది, బుధ, గురు	14.40	09.10
17644	కాకినాడ టౌన్	చెంగల్‌పట్టు (సర్కార్) సోమ, మంగళ, శుక్ర, శని	14.40	09.10
17250	కాకినాడ టౌన్	తిరుపతి డైలీ	15.15	11.45
17210	కాకినాడ టౌన్	బెంగళూరు (శేషాద్రి) డైలీ	17.25	06.45
12737	కాకినాడ పోర్టు	లింగంపల్లి (గౌతమి) డైలీ	19.20	06.58
07445	కాకినాడ టౌన్	లింగంపల్లి (స్పెషల్)సోమ బుధ, శుక్ర	20.10	07.10


రేపు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి



గొర్రిపూడిలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం.

- గ్రామాల్లో ఉత్సవాలకు ఏర్పాట్లు

కరప: మండలంలో తుల్యభాగ నదీ తీరాన వెలసిన వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించేందుకు ఆయా గ్రామాల్లోని వంశపారంపర్య ధర్మకర్తలు ఏర్పాట్లు చేశారు. గొర్రిపూడి, కరప, వేళంగి, సిరిపురం గ్రామాల్లో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాలున్నాయి. గొర్రిపూడిలో గండి వంశీకులు ఆలయాన్ని నిర్మించగా, తర్వాత దాత రావిపాటి సూర్యకల్యాణరామ్ సహకారంతో పునర్నిర్మాణం చేశారు. గొర్రిపూడిలో షష్ఠికి ముందురోజు స్వామివారికి కల్యాణం చేసి, ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుతారు . ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారు. దేవదాయ శాఖ, దాతల సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహిస్తారు. శుక్రవారం సాయంత్రం స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించి, రాత్రికి కల్యాణ ఉత్సవాన్ని ధర్మకర్త, మాజీ ఎంపీటీసీ గండి వెంకట్రాజు, రామావతి దంపతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. శనివారం తెల్లవారుజామున 2 గంటల నుంచి పవిత్ర గోదావరి కాలువ స్నానం, స్వామివారి దర్శనం, 8న ప్రాతఃకాలాన రక్షవిమోచనం, అవబృదం, రాత్రి పుష్పోత్సవం నిర్వహిస్తారు. ధర్మకర్త, గొర్రిపూడి గామస్తులు శనివారం జరిగే షష్ఠి ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశారు. షష్ఠిరోజు ఆర్కెస్ట్రాలు, కోల సంబరం, వెరైటీ బుర్రకథ వంటి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. షష్ఠి రోజున సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి ఒంటి గంట వరకు భారీఎత్తున పోటాపోటీగా కనులు మిరుమిట్లు గొలిపేలా బాణసంచా కాలుస్తారు. గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు షష్ఠి ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. వివిధ పార్టీల ప్రజాప్రతినిధులను, పారిశ్రామికవేత్తలను ఆహ్వానించినట్టు నిర్వాహకులు తెలిపారు.



గొర్రిపూడిలోని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి



కరపలోని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడు

వేళంగి, కరపల్లో..

కరపలో చాగంటి వంశీకులు నిర్మించిన ఆలయంలో వంశపారంపర్య ధర్మకర్త చాగంటి వెంకట్రావు, వేళంగిలో వంశపారంపర్య ధర్మకర్త మెర్ల వీరయ్యచౌదరి ఆయా గ్రామాల్లోని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాల్లో పందిళ్లు వేసి, విద్యుద్దీపాలతో అలంకరించి, భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. సిరిపురం శివాలయంలో కూడా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం ఉంది, అక్కడ కూడా షష్ఠి ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కాకినాడ–రావులపాలెం ప్రధాన రహదారిలో కరప,పెనుగుదురు గ్రామాల మధ్య సిరిపురం గ్రామస్తుడు, వ్యాపారవేత్త చిక్కాల దొరబాబు, సుబ్బారావు సోదరులు సొంత ఖర్చుతో నిర్మించిన 51 అడుగుల సుబ్రహ్మణ్యస్వామి విగ్రహం వద్ద షష్ఠి రోజున ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.



కరపలోని 51 అడుగుల సుబ్రహ్మణ్య స్వామి విగ్రహం